జై హనుమ

నా తండ్రిగారు, శ్రీ ధూళిపాళ సీతారామశాస్త్రిగారు, సెప్టెంబరు 24, 1921 న గుంటూరు జిల్లా, పల్నాడు తాలూకా, దాచేపల్లి గ్రామంలో జన్మించి, అక్కడ స్కూలులో ఉన్న థర్డ్ ఫారము చదువు ముగించుకుని, పై చదువులకు పట్టణాలకు వెళ్ళే స్తోమతు లేక, 11 వ ఏటనే ఇల్లు వదిలి, తెనాలిలో ఒక సంవత్సరం వేదాధ్యయనము చేసి, ఇద్దరు కొడుకులూ వేదవృత్తిలో కన్నా, రెండవ కుమారుడనయినా లౌకికవృత్తిలో పెట్టవలెనన్న వారి తండ్రిగారి ఆలోచనమేరకు, స్వార్జనాసక్తులై గుంటూరు చేరి ప్లీడరు గుమాస్తాగా శిక్షణ పొందుతూ, 'వారాల అబ్బాయి' గా ఉదర పోషణ గావించుకుంటూ, నటనాసక్తులై, 14వ ఏట స్త్రీపాత్ర పోషణలో రంగస్థల ప్రవేశము చేసి, కాలక్రమేణ మాధవపెద్ది వెంకట్రామయ్యగారి ప్రేరేపణాశీస్సులతో దుర్యోధన పాత్రలో రూపుదిద్దుకుని పురుషవేషధారియై, 'మయసభ' ఏకపాత్రాభినయనానికి నూతన ఒరవడిని సృష్టించుకుని, గయుడు, పరశురాముడు, విశ్వామిత్రుడు, రామసింహుడు మొదలగు పాత్రలలో గూడా రాణించి, నటరాజానుగ్రహంతో ఒక స్థాయిని పొంది, ఖ్యాతినార్జించి వేల రంగస్థల ప్రదర్శన లిచ్చి, తన 40 వ ఏట బి. ఏ. సుబ్బారావుగారి ఆహ్వానంతో భీష్మలో దుర్యోధనుడిగా సినీరంగ ప్రవేశం చేసి, ఎన్.టి. రామారావుగారి సృష్టిలో శకుని మామగా నూతన అధ్యాయాన్ని రచించుకుని, అక్కినేని, నందమూరి, గుమ్మడి, ఎస్.వి రంగారావు గార్లతో పలు చిత్రాలలో నటించి, వ్యక్తిగతంగా వారితో ఆత్మీయానుబంధాన్ని పెంచుకుని, కృష్ణ, శోభన్ బాబు, కృష్ణంరాజు లాంటి తదుపరి తరంవారితో గూడ నటించి, శివాజిగణేశన్, మనోహర్ వంటి తమిళ అగ్రనటులతో, రాజకుమార్, ఉదయకుమార్ వంటి కన్నడ అగ్రనటులతో నటించి, తదాదిగా 22 సంవత్సరాలు దాదాపు 300 చిత్రాలలో విభిన్న పాత్రలు పోషించి, ఉన్నత గుణచిత్రనటుడిగా

ప్రసిద్ధి గాంచి, ఒకనాటి ప్రాతఃకాల పూజా సమయంలో తన ఆలయసిర్మాణం గాపింపుమని ఆంజనేయస్వామివారు ప్రేరేపింపగా, ఆలయ సిర్మాణము తనబోటివానికి సాధ్యమా? కానిపని అని ఇదొక పగటికలగా మిన్నకుండగా, మరోసారి 'ఎందుకు కాలయాపన, పద ముందుకు, ఆలయసిర్మాణము కాపించు మన్న ఆంజనేయస్వామివారి ఆజ్ఞమేరకు, తన 62వ ఏట పదవీ పిరమణ అనే పదములేని సినీరంగ భోగజీపితానికి స్వస్తి చెప్పి, మరి ఆలయసిర్మాణమే జరిగితే పరాయి రాష్ట్రంకన్నా కన్నతల్లి ఆంధ్రమాత ఒడిలోనే సబబు అని సిశ్చయించుకుని, మద్రాసులోని ఆస్తిపాస్తులు తెగనమ్ముకుని, గుంటూరుచేరి, ఊరి చివర సిర్మానుష్యంగా ఉన్న ప్రదేశంలో 4 ఎకరముల స్థలం కొని, మారుతి నగర్ స్థాపించి, తనకు, బంధు మిత్రులకు ఆవాసయోగ్యము కల్పించుకుని, తన వంతుగా ఆంజనేయస్వామివారి ఆలయసిర్మాణమునకు 2 ప్లాట్లు పితరణ చేసి, ఆలయ సిర్మాణమునకు మాటలుగాదు మూటలుకావాలి ఎలా అన్న పిచారంలో ఉండగా, ఆశుకపిత్వంగా ఒక గేయం నోట రావటం, అదిపిసి ఒక సాహిత్యగురువుగారు, చాలా బావుందయ్యా, పూర్తి రామాయణం వ్రాయమనటం, గేయరామాయణం పూర్తిగా వ్రాసి రచయితగా మరో అవతారము ఎత్తి, తిరుమల తిరుపతి దేవస్థానం వారి సౌజన్యంతో ముద్రించి, ముద్రించినంత మాత్రాన మూటలెలా వస్తాయన్న పిచారంలో ఉండగా, "50 ఏళ్ళ నాటనానుభవం వుందిగా! లే! దానినే వేదికగా చేసుకో" అని ఆంజనేయస్వామి వారు ఆదేశించుటతో, తన మనో నాయకుడు ఆంజనేయస్వామి వారి సుందరకాండకు స్వరలయలు సమకూర్చుకుని, ఆంధ్రదేశం, కర్ణాటక, తమిళనాడులలో సుందరకాండ గేయగానయజ్ఞాలు సిర్వహించి ప్రదర్శనలిచ్చి, తద్వారా భక్తజనాదరణతో సిధులు సమకూర్చుకుని, 1986 మార్చి నెలలో ఆంజనేయస్వామి వారి ఆలయప్రతిష్ఠ గాపించి, కాలక్రమేణ శివాలయం, నవగ్రహ సహిత మృత్యుంజయ ఆలయం, నాగేంద్ర

ఆలయం, సీతారామ కల్యాణ మండపం, బాలాజి కల్యాణ మండపం, జయేంద్ర యాగశాల, గాయత్రి ధ్యాన మందిరాలను నిర్మించి, బాలకృష్ణ గోపాలభవనము నిర్మించి దానిలో వేదస్మార్త సంస్కృత పాఠశాల ప్రారంభించి, నటుడిగా తనపేరు మీద సంగీత, నాటక, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగవలెనని "ధూళిపాళ కళావాహిని" ని స్థాపించి, తనపేరు మీద కలకాలం దానధర్మాలు జరగాలని "ధూళిపాళ సీతారామశాస్త్రి వరలక్ష్మమ్మ ట్రస్టు" అను ఒక సంస్థను ప్రారంభించి, చతురాశ్రమ ధర్మాలలో ఉత్తమోత్తమమయిన "సన్యాస ఆశ్రమ దీక్ష" ను శ్రీ శ్రీ శ్రీ జయేంద్ర సరస్వతిస్వామి వారి స్వహస్తాలతో మే 7, 2001 న స్వీకరించి, దాదాపు షడ్వర్ష (6 సంవత్సరాలు) యతి జీవితాన్ని అనేక ధార్మిక క్రమాలు, ఆలయ ప్రతిష్ఠలు ఉపన్యాసాలతో గడిపి ఏప్రిల్ 13, 2007 న బ్రహ్మీభూతులయినారు (సిద్ధిపొందారు).

స్వామివారి ఆలోచన మేరకు, పార్థివ శరీరానికి భూవాసము ఏర్పాటు గావించి, శివలింగ ప్రతిష్ఠ గావించ బడినది. కుటుంబ సభ్యులు "ధూళిపాళ సీతారామశాస్త్రి వరలక్ష్మమ్మ ట్రస్టు" తరపున అధిష్ఠాన (సమాధి) నిర్మాణము గావించి, నిత్యధూప దీప నైవేద్యాలకు వసతి కల్పించి మారుతిక్షేత్రమునకు సమర్పించబడినది(construction). ఒక చిన్న మారుతి ఆలయం మారుతిక్షేత్రంగా మారి భక్తులకోర్కెలు తీర్చు ఆంజనేయస్వామిగా వినుతికెక్కినది. మారుతిక్షేత్రాన్ని 1991లో కంచి కామకోటిపీఠమునకు దత్తత చేయబడినది(construction).

ఇట్టి స్థల చరిత్ర కలిగిన మారుతిక్షేత్రం, మారుతినగర్ గుంటూరు నగరానికే శోభాయమానంగా వృద్ధిచెంది 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటూ మార్చి 2011-12 రజతోత్సవ సంవత్సరంగా కార్యక్రమములు జరుపుకుంటున్నది.

ఈ 25 సంవత్సరాలలో పెక్కు యతీశ్వరులు, ప్రసిద్ధిగాంచిన కవులు, కళాకారులు, అధికారులు, మారుతిక్షేత్రన్ని సందర్శించారు. పదిహేను వత్సరములు అధ్యక్షస్థానంలో ధూళిపాళవారు ఈ క్షేత్ర అభివృద్ధికి అవిరళకృషిచేసి 2001లో యతిస్థానాన్ని పొందిన పిదప క్షేత్ర అధ్యక్షపదవిని కంచి పీఠ ప్రతినిధి శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు గారు చేపట్టారు. ఆరంభదశనుండి చి|| తంగిరాల శ్రీనివాసరావు కార్యదర్శిగా అకుంఠితదీక్షతో పనిచేస్తూ ధూళిపాళవారి అడుగుజాడల్లో శిక్షణ పొంది వైదిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు వినూత్న ఒరవడిలో కొనసాగిస్తున్నాడు. శ్రీ తంగిరాల లక్ష్మీనారాయణ శర్మగారు, శ్రీ కుందేరు నాగేశ్వరరావుగారు, శ్రీ సుబ్బారావుగారు వివిధ హోదాలలో చేయూతనిస్తున్నారు. శ్రీ శంకరమంచి ఆంజనేయశర్మగారు ప్రధాన అర్చకుడిగా, శ్రీ నవీన్ గారు అర్చకుడిగా వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

శ్రీ మారుతి సేవేంద్ర సరస్వతి స్వామి వారిని "క్షేత్రపాలకస్వామి" గా ప్రణతిల్లుతూ అందరూ పాటుపడుతున్నారు. రజతోత్సవ సందర్భంగా 25 సంవత్సరాల చరిత్రను పొందుపరుస్తూ "స్మృతికదంబం" అను ఒక సంచిక (సావనీర్) ను తయారు చేయుటకు సంకల్పించాము. రజతోత్సవ బ్రహ్మోత్సవాలలో ఆంజనేయస్వామి వారికి సహస్ర కలశాభిషేకం చేయదలచాము. స్మృతి కదంబంలో ప్రకటనలు ఇవ్వవలసినదిగా కోరుతున్నాము. ధూళిపాళ కళావాహినిలో శాశ్వత సభ్యులుగా చేరవలసినదిగా కోరుతున్నాము.

దాతలు విరాళాలు "ధూళిపాళ సీతారామశాస్త్రి వరలక్ష్మమ్మ ట్రస్టు" పేరున పంపవలసినదిగా విన్నపము. ఈ ట్రస్టును ఒక కుటుంబ వ్యవస్థగా కుటుంబ సభ్యుల సహాయసహకారలతోనే

అభివృద్ధి చేయ సంకల్పించనందువలన దాతల పిరాళాలు, ఆయా సంస్థలకు పూర్తిగా చేర్పించి ఆ దానఫల సువాసనలు ఈ సంస్థకు కూడా ఆపాదించవలెనని ఆలోచన(Clarity).

-- సహస్ర కలశాభిషేకమునకు రు. 2,000/-

-- ధూళిపాళ కళావాహిని సభ్యత్వం రు. 1,116/-

-- కలర్ ఫుల్ పేజి రు. 20,000/-

-- సింగిల్ కలర్ ఫుల్ పేజి రు. 10,000/-

-- సింగిల్ కలర్ హాఫ్ పేజి రు. 5,000/-

-- సింగిల్ కలర్ క్వార్టర్ పేజి రు. 2,000/-

నమస్కృతులతో

భవదీయ

ధూళిపాళ శివరామకృష్ణ